RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

ఆదివారం 04 జనవరి 2026

quicktodaynews.com

పద్మశాలి సర్పంచ్

ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఘన సన్మానం

వీరి స్ఫూర్తితో పద్మశాలియులందరు గ్రామస్థాయి నుండే

చైతన్యులై రాజకీయంగా ఎదిగి, గుర్తింపు పొందాలి

పద్మశాలి కమాన్‌పూర్ మండల అధ్యక్షులు కుందారపుబాపు

ఆధ్వర్యంలో

పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండేటి రాజేష్, జిల్లా

ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య

రామగుండం జనవరి 03 (క్విక్ టుడే న్యూస్):

కమాన్పూర్ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన ఉమ్మడి కమాన్పూర్ (కమాన్పూర్, రామగిరి) మండలాల పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను అభినందిస్తూ, వారికి ప్రశంస పత్రాలను, పద్మశాలి కులదైవం ఫోటోలు జ్ఞాపికగా అందజేస్తూ, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. కమాన్పూర్ మండలం రొంపికుంట గ్రామం పద్మశాలి భవనంలో కమాన్పూర్ మండలం పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపుబాపు ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం గుండేటి రాజేష్ ,ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మండలం సిద్దిపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన పద్మశాలీలు బంగారు కళ్యాణి-మహేష్ దంపతులు, నాగారం ఉపసర్పంచ్ గా ఎన్నికైన వొడ్నాల శ్రీనివాస్ లతోపాటు వార్డు సభ్యులుగా ఎన్నికైన రొంపికుంటకు చెందిన కుందారపు కవిత-శ్రావణ్, కొండి అనిల్ కుమార్, గొల్లపల్లికు చెందిన కనుకుంట్ల రాజేందర్, సిద్దిపల్లెకు చెందిన బిల్ల వెంకటేష్, మోర అనూష-ప్రశాంత్, మాటేటి ఐశ్వర్య-అఖిల్, కూర్మ శిరీష-సతీష్, కొలిపాక వెంకన్న, జూలపల్లికి చెందిన వేముల సత్యనారాయణ, బండి శంకర్, రామగిరి మండలం లొంకకేసారం గ్రామానికి చెందిన నామని సారయ్య, బండి లక్ష్మీ-శంకరయ్య, నామని రామ్మూర్తి, పన్నూరుకు చెందిన తన్నీరు ప్రదీప్, కుంట విజయ్, కుమారి గౌడ వైష్ణవి-సత్తయ్య, బండి అరుణ-శ్రీనివాస్, చందనాపూర్ కు చెందిన భోగే రాజయ్య, సుందిళ్లకు చెందిన శ్రీజా-ప్రశాంత్ గార్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. వీరు ఎంచుకున్న రాజకీయ రంగం ద్వారా వారి వారి గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికైనందుకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తూ, గ్రామ ప్రజలు నమ్మకాన్ని నిలబెట్టుకునేలా, గ్రామ అభివృద్ధికి పనిచేస్తూ, రాబోయే కాలంలో మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. వీరందరిని స్ఫూర్తిగా తీసుకొని గ్రామస్థాయి నుంచి పద్మశాలిలంతా చైతన్యులై, తమ హక్కులను సాధించుకోవడానికి, రాజకీయంగా ఎదిగి, సమాజంలో గుర్తింపు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, మాజీసర్పంచ్ ఎల్లే రామ్మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు, రొంపికుంట అధ్యక్షులు కూచన మల్లయ్య, రామగుండం కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు మండల సత్యనారాయణ, అధ్యక్షులు చిప్ప రాజేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట లక్ష్మినర్సయ్య, ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్, పోపా జిల్లా అధ్యక్షులు మాటేటి శంకర్, ఉపాధ్యక్షులు మోర శ్రీనివాస్, ఓదెల మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ పర్శ రమేష్, అంతర్గాం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎనగందుల శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులు అనుమ లింగయ్య, పద్మశాలి నాయకులు కుందారపు రాములు, బండి రాజన్ను, బత్తుల సమ్మయ్య, గుండేటి శంకర్, బండి లక్ష్మణ్, రొంపికుంట గ్రామ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కుందారపు శంకర్, నాయకులు గుండేటి శంకరయ్య, గుండేటి శ్రీమూర్తి, తౌట బాలకృష్ణ, పడాల మల్లేష్, కుందారపు సతీష్, శేఖర్, మొండయ్య, మల్లేష్, వెంకటేష్, కొండి శంకర్, సంతోష్, వేముల శ్రీనివాస్, రాంపల్లి రవి, మచ్చ అంజయ్య, కొండి సాయి, మాటేటి దామోదర్, కుందారపు పోచాలు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారుద

సావిత్రిబాయి పూలే 195వ జయంతి

మహిళ ఉపాధ్యాయులను

సన్మానించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

వేములవాడ జనవరి 03 (క్విక్ టుడే న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ లో, ఈరోజు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా, సావిత్రిబాయి పూలే తన 17 ఏళ్ల వయసులోనే బాలికల కొరకు ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటు చేశారు .తన భర్త జ్యోతిరావు పూలే గారి సహకారంతో ఆమె చదువుకోవడమే కాకుండా బాలికల చదువు కోసం పోరాటం చేశారు స్త్రీల విద్య అభివృద్ధికి కృషి చేసి దేశంలోనే తొలి బాలికల పాఠశాల ప్రారంభించి బాల్య వివాహాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి సంఘ సంస్కర్త శ్రీమతి సావిత్రిబాయి ఫూలే జయంతిని తెలంగాణ ప్రభుత్వం జనవరి 3 న అధికారికంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం ప్రకటించిన సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తుకు తమ వంతుగా విద్య బుద్ధులు నేర్పుతున్న మహిళ టీచర్లను ఈ సందర్భంగా సన్మానించె ఉద్దేశంతో ప్రభుత్వ బాలికల పాఠశాలలో పనిచేసే మహిళ ఉపాధ్యాయులను ఈరోజు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేయడం జరిగిందని, ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పడమే కాక విద్యార్థిని విద్యార్థులు చెడు మార్గాలలో పయనించకుండా సక్రమ మార్గంలో పయనించేలా పలు సూచనలు చేస్తూ మంచి బాటలో పయనించేలా కృషి చేస్తున్న ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని ఈ సందర్భంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి మన్నాజీ తో పాటు పాఠశాల సిబ్బంది మరియు ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ , ఓడ్యాల వేణు ,మహమ్మద్ అబ్దుల్ రఫీ ,సగ్గు రాహుల్, పసుల శ్రీనివాస్, అన్నం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరంతర చైతన్య శీలి

దార్శనికుడు ప్రొఫెసర్ తాటికొండ వెంకట రాజయ్య

జనగామ, జనవరి 03 (క్విక్ టుడే న్యూస్):

ప్రొఫెసర్ తాటికొండ వెంకట రాజయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి. తన స్వగ్రామం అంకుషాపూర్, తరిగొప్పుల మండలం జనగామ జిల్లా నుంచి అంచలంచలుగా ఎదిగి అతి తక్కువ కాలంలోనే ఎంతో ఖ్యాతిని సంపాదించుకున్నారు. అనేక పట్టాలు పొంది ఆయన నిత్య విద్యార్థి అని నిరూపించుకున్నారు. తాను చదువుకునే రోజుల్లోనే ప్రతిచోట నాయకుడి గానే ఉండటం ఆయనలోని నాయకత్వ లక్షణాలకు ప్రతీకగా చెప్పవచ్చు.ఒక జూనియర్ అసిస్టెంట్ గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని మొదలు పెట్టి క్రమక్రమంగా పదోన్నతులు పొంది ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు ప్రొఫెసర్ గా ప్రతి స్థాయిలో తనదైన ముద్రను వేసుకున్నారు. ముఖ్యంగా బీసీ వాదాన్ని నిలబెట్టడానికి ఆయన చేసిన కృషి అజరామరం. బీసీ హక్కుల కోసం బీసీ వాదాన్ని తన నరనరానా నింపుకొని అనేకమంది ప్రముఖ బీసీ ఉద్యమ నాయకులతో కలిసి తాను చేసిన పోరాటాలు, సాధించిన విజయాలు ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. చట్టసభలలో బీసీల ప్రాతినిధ్యం ఉండాలనే ఏకైక తలంపుతో ఎమ్మెల్యేగా, పట్టభద్రుల ఎమ్మెల్సీ గా కూడా పోటీ చేశారు. సామాజిక స్పృహ కలిగి ప్రతి వ్యక్తిలో సామాజిక చైతన్యాన్ని రగిలించడంలో ఆయనకు ఆయనే సాటి.

ఉస్మానియా యూనివర్సిటీలో సీఈఎల్టి (సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ అండ్ ట్రైనింగ్) ఫౌండర్ డైరెక్టర్ గా విశేషమైన సేవలు అందించారు. తన జీవన గమనంలో ఉద్యోగరీత్యా ఉస్మానియా విశ్వవిద్యాలయానికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రతి గ్రామీణ పేద విద్యార్థులో ఇంగ్లీష్ భాష పట్ల మమకారాన్ని పెంచడంలో, అదే విధంగా వ్యక్తి విలువల పట్ల చైతన్యాన్ని నింపడంలో చివరి వరకు నిరంతర ప్రయత్నం చేశారు. వ్యక్తిత్వ వికాసం పట్ల ఆయన దృష్టి చాలా స్పష్టంగా విశాల దృక్పథంతో ఉండేది.ఇంగ్లీష్ ఇస్ ఫర్ వెల్త్, యోగా ఇస్ ఫర్ హెల్త్" అను తన నినాదాన్ని నిరంతరం వ్యాప్తి చేస్తూ భారతీయ సాంప్రదాయ విధానమైన యోగా ప్రక్రియను తన జీవితంలో భాగస్వామ్యం చేసుకొని పలు దేశాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనలు ఇచ్చి మన భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపజేశారు.అన్యాయం పట్ల రాజీ పడని మనస్తత్వంతో తన ఉద్యోగ జీవితంలో సహచరులతో ఎంతో కలివిడిగా ఉండేవారు. ఉద్యోగ విరమణ తర్వాత ఏ రోజు కూడా ఇంటికి, కుటుంబానికి మాత్రమే పరిమితం కాకుండా ఇంగ్లీషు, యోగాకు సంబంధించి మన రాష్ట్రంలోని దాదాపు ప్రతి జిల్లాల్లోనూ వందల ప్రదర్శనలు ఇచ్చారు. ప్రత్యేకించి గ్రామీణ పాఠశాలల్లో చదివే పిల్లలకు సరియైన విద్య అందాలని వారు పలు రంగాలలో వికాసం చెందాలని కలలు కనే వారు. అందుకు తనదైన కృషి చేసేవారు.ఉద్యమం, సాహసం, ధైర్యం బుద్ధి, శక్తి, పరాక్రమా షడేతే యత్ర వర్తంతే తత్ర దేవ సహాయాకా అని పెద్దలు చెప్పినట్టుగా ఈ అన్ని గుణాలు ఆయనలో ఉండేవి. ఉద్యమ స్ఫూర్తి, పోరాటం పట్టుదల లతో పాటు విస్తృతమైన జ్ఞాన సంపద, ఆధ్యాత్మిక కోణం ఆయనను మరింత ముందుకు తీసుకువెళ్లింది. "అరబిందో ఫిలాసఫీబి ప్రభావం" అనే అంశంపై విస్తృత పరిశోధన చేసి పిహెచ్.డి పట్టాను పొందారు. అరబిందో తాత్విక ఆలోచనను సమాజంలో వ్యాపింప చేయడానికి విశేష ప్రయత్నం చేశారు.పలు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే గాక ప్రైవేట్ ఇంజనీరింగ్ తదితర ప్రొఫెషనల్ కళాశాలలో అనేక మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. వయసు పెరుగుతున్నప్పటికీ ఏ రోజూ కూడా అలసటగా కనిపించేవారు కాదు. ప్రతి సందర్భంలో కూడా నిండైన ఆత్మవిశ్వాసం ఆయనలో తొణికిసలాడేది. ఎప్పుడు చురుకుగా ఉండే ఆయన ప్రతిభను చూస్తే ఎంతో ఆశ్చర్యంగా అనిపిస్తుంది.జీవిత చరమాంకంలో సామాజిక కోణం నుంచి పూర్తి ఆధ్యాత్మిక చింతన వైపు మరలుతున్న తరుణంలోనే ప్రకృతి వైద్యం పట్ల కూడా తాను మమకారాన్ని పెంచుకొని, ఆ వైద్యం పట్ల లోతైన పరిశీలన, విశ్లేషణ చేశారు.ఆయనలోని సాహిత్య పిపాస మరో ముఖ్యమైన అంశం. కవులు కళాకారుల ఐక్యవేదిక జనగామ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలో రెండు సంవత్సరాల క్రితం జరిగిన కవి, గాయక సమ్మేళన కార్యక్రమంలో తాను పుట్టిన గడ్డ అయిన జనగామ జిల్లాలోని కవులు అందరి సామాజిక అంశాల కవితలతో ఒక చక్కటి సంకలనం తీసుకురావాలనే ఆలోచనకు అంకురార్పణ చేశారు. ఆ సంకలనానికి జనగాం తపన అను పేరు పెట్టాలని వారు ఆనాడు వేదికపైన ప్రకటించి నిర్ణయించారు.దానికి "కవులు కళాకారుల ఐక్యవేదిక జనగామ" ప్రధాన భూమిక పోషించింది.ఆ సంకలనం మంచి ప్రామాణిక పుస్తకంగా వెలువరించాలని ఆయన ఎంతో తపన పడ్డారు. ఆ సంకలనంలో జనగామకు చెందిన 71 మంది కవులు, వివిధ సామాజిక అంశాలతో 100 కవితలు రాయడం జనగామ జిల్లా సాహిత్య చరిత్రలో విశేషంగా చెప్పవచ్చు.జనగాం తపన" పేరుతో వెలువడుతున్న సంకలనం ముద్రణ చివరి దశకు వచ్చి పుస్తక ఆవిష్కరణ తమ చేతుల మీదుగా జరగాల్సిన సమయంలో ఆయన మన మధ్య లేకపోవడం అత్యంత విచారకరం. సమాజమే తన కుటుంబంగా భావించిన చైతన్య శీలి, దార్శనికుడు ప్రొఫెసర్ వెంకట రాజయ్య మరణం కుటుంబ సభ్యులను, సహచరులను,ఆత్మీయులను సాహిత్య అభిమానులను విద్యార్థి లోకాన్ని ఎంతో కలిచి వేసింది.

సమాజ హితమే తన జీవిత కర్తవ్యం గా భావించిన ఆ పెద్దాయనకు, ప్రతి వ్యక్తి తన కర్తవ్యాన్ని నిర్వహించి సమాజ వికాసంలో భాగస్వాము లవడమే మనం అందించే ఘనమైన నివాళి.

దివంగత ప్రో.తాటికొండ వెంకటరాజయ్య

వ్యాసకర్త డాక్టర్ వేముల సదానందం

వ్యాస కర్త
డాక్టర్ వేముల సదానందం(వేదం)
ఎం.ఎస్సీ,ఎం.ఎస్సీ,ఎం.ఎ, ఎం.ఎ, ఎం.ఇడి,పిహెచ్‌డి
గణిత అధ్యాపకులు, వ్యాఖ్యాత, కవి, జనగామ.
(జనవరి 4, 2026 ఆదివారం దివంగత ప్రొఫెసర్ తాటికొండ వెంకటరాజయ్య యాది సభ, జనగాం తపన కవితా సంకలన పరిచయ సభ జనగామలో జరుగుతున్న సందర్భంగా ఈ వ్యాసం)

సంక్రాంతి వేడుకల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు వద్దు

ఉన్నత అధికారులకు

లికితపూర్వ లేఖ ద్వారా ప్రజా

సంఘాల విజ్ఞప్తి

విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో. (క్విక్ టుడే న్యూస్):

అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన. పరవాడ మండలంలో కొన్నిచోట్ల గ్రామాల్లో సంక్రాంతి పండుగ అలాగే గ్రామ తీర్థాలలో సాగే పేకాట, గుళ్లాట, బల్లాట మరియు కోడి పందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలపై చేయకూడదని ప్రజలు మరియు ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంక్రాంతి పండుగ సంబరాల రాజకీయ ముసుగులో కొంతమంది ప్రముఖులు,నేతల అండదండలతో నివారించడానికి ఆలోచన పడ్డారు. ! కొన్ని లక్షల కోట్ల రూపాయలు సంపాదనకు లబ్ధి పొందడానికి ఇలాంటి చెడు వ్యసనాలు ముందస్థాయిలో ఉన్నారని కనుక ముందుగా వీటిని పోలీసు వారు హెచ్చరించాలని ఇలాంటి చెడు కార్యక్రమాలు చేయకూడదని ఎవరైనా ఇలాంటి చెడు వ్యసనాలు చేపడితే వారిపై కఠిన నిర్బంధాలు పెట్టాలని గతంలో లాగా ఇద్దరు ముగ్గురు పట్టుకొని తక్కువ శిక్ష పడే కేసులు విధించి జరిమానాలు వేయడం వంటి చేస్తున్నారు అలాంటి ఎట్టి పరిస్థితిలో చేయకూడదని అది ఎంతటి వారైనా శిక్ష అనుభవించేలా చెయ్యాలి ఈ చెడు వ్యసనాల వల్ల ఎన్నో పేద కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి రోడ్డున పడ్డారు, కనుక చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఉన్నతాధికారులు కోరుతున్నారు. ఇటువంటి జూద క్రీడలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వకూడదని, ప్రతి గ్రామంలోనూ నిఘా యంత్రాంగా

పెంచి పతిచోట డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ అసాంఘిక కార్యకలాపాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో కొందరు పోలీసు అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడమే కాకుండా, కేవలం నామమాత్రపు జరిమానాలతో చేతులు దులుపుకున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కోట్ల రూపాయల చేతులు మారే ఇటువంటి వ్యసనాల వల్ల సామాన్యుల ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఒక సామాన్యుడి ద్వారా లిఖితపూర్వక లేఖను ఉన్నతాధికారులకు అందజేశారు., పోలీస్ శాఖ మరియు న్యాయ విభాగం సమన్వయంతో పనిచేసి ఇటువంటి అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలెవరూ ఈ వ్యసనాలకు బానిసలు కాకుండా పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

హుజూరాబాద్‌లో ఘనంగా

సావిత్రీ బాయి ఫూలే జయంతి వేడుకలు

పూలే జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో.

భారతదేశపు తొలి మహిళా గురువు, సంఘ సంస్కర్త సావిత్రీ బాయి పూలే.

సావిత్రీ బాయి పూలే జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకము.

చివరి శ్వాస వరకు ప్రజా సేవలో గడిపిన సావిత్రీ బాయి జీవితం నేటి రాజకీయ ఆదర్శం.

హుజూరాబాద్ ప్రతినిధి, జనవరి 03,(క్విక్ టుడే న్యూస్):

భారతదేశపు తొలి మహిళా గురువు, సంఘ సంస్కర్త సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలను హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కూడలిలో పూలే జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం రోజు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళు లర్పించారు. అనంతరం మహిళా టీచర్లను శాలువాలతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా పూలే సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..సావిత్రీ బాయి పూలే జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదా యకమని అన్నారు. మహిళాభ్యుదయం, మహిళా సాధికారత సాధనలో ఆమె చేసిన సేవలు చిరస్మరణీయ మని అన్నారు. చివరి శ్వాస వరకు ప్రజా సేవలోనే గడిపిన సావిత్రీ బాయి జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శమన్నారు. ఎన్నో అవమానాలు, అవరోధాలను దాటుకుని భర్త సహకారంతో మహిళల కోసం విద్యాలయాలు స్థాపించి వారి అభ్యున్నతి కోసం క ృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మ య్య, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్నూరి విజయ్ కుమార్, పూలే జయంత్యుత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ఉప్పు శ్రీనివాస్, సందేళ్ల వెంకన్న, ఇప్పకాయల సాగర్, చిలుక మారి శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు మాచర్ల నరేష్, రాజేష్, సందీప్, రాజేందర్, బీమోజు సందానందం,బండారి సదానందం, సొల్లు సునీత, నాగమణి, సమ్మయ్య ముదిరాజ్, మార్తరవీందర్ , ఖలీద్ హుస్సేన్, గడప రాజు, రవీందర్, వేణుగోపాల్, వేల్పుల రత్నం, ఉపాధ్యాయురాలు దేవిక, దివ్య, విద్యార్థులు పాల్గొన్నారు.